## కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**కందుకూరు శిఖరజనసాక్షి:** వలేటివారిపాలెంలోని కస్తూరిబాగాంధీ విద్యాలయాన్ని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారంఆకస్మికంగా తనిఖీ చేశారు.తరగతి గదులు,హాస్టల్ రూములు, బాత్రూములు,వంటగది,పరిసరాలను పరిశీలించారు.విద్యార్థినులను అడిగి, హాస్టల్‌లో వసతులు గురించి మాట్లాడారు.ఈ సందర్భంగా బాత్రూములలో నీళ్లు నిలిచి ఉండడాన్ని ఎమ్మెల్యే చూశారు.అక్కడి నుంచి వచ్చే మురుగునీరు క్లాస్ రూముల పక్కన నిల్వ ఉండడాన్ని గమనించారు.ఇలాంటి అపరిశుభ్ర వాతావరణంలో పిల్లలకు అసౌకర్యంగా ఉంటుందని,ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రిన్సిపల్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే బాగు చేయించాలని ఆదే శించారు.అలాగే హాస్టల్ రూమ్స్‌లో పేరుకుపోయిన చెత్తను చూసిన ఎమ్మె ల్యే మరోసారి ఇలా కనిపిస్తే చర్యలు తీసుకుంటానని గట్టిగా మందలించారు.మధ్యాహ్న భోజనాన్ని కూడా ఆయన పరిశీలించి,మెనూ తప్పక పాటించాలని సూచించారు.విద్యార్థినిలు ఇబ్బంది పడకుండా వరండాలో ఫ్లోరింగ్ ఎత్తు పెంచాలన్నారు.ఎమ్మెల్యే వెంట మండల టీడీపీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం,కూనిపాలెం సర్పంచ్ నవులూరి రాజారమేష్, సోమినేని మాల్యాద్రి, పరిటాల శివ ఉన్నారు.



# ఎమ్మెల్యే ఇంటూరి సమక్షంలో టీడీపీలోకి చేరికలు





**కందుకూరు శిఖరజనసాక్షి:** దశాబ్దాలనుంచి కాంగ్రెస్,ఆ తరువాత వైసీపీకి కంచుకోటగా నిలిచిన ఉలవపాడు మండలం బద్దిపూడి గ్రామంలో తెలుగుదేశం గాలి బలంగా వీస్తోంది.గత ఎన్నికలకు ముందు ఇంటూరి నాగేశ్వరరావును ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత నుంచి తెలుగుదేశం పార్టీలోకి వలసలు మొదలయ్యాయి.ఎమ్మెల్యే కృషి,అభివృద్ధి పాలన చూసి ఈ 20 నెలల్లో పెద్ద సంఖ్యలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి టీడీపీలో చేరిపోయారు.తాజాగా మరో 53 కుటుంబాల వారు ఎమ్మెల్యే సమక్షంలో పసుపు కండువాలు కప్పుకున్నారు.కందుకూరులోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం చేరికల కార్యక్రమం జరిగింది.బద్దిపూడి గ్రామానికి చెందిన గూడూరు రాజేంద్రరెడ్డి, తాటిపర్తి కృష్ణారెడ్డి,చిరే వెంకట సుబ్బారెడ్డి,మల్లికార్జునరెడ్డి,కూనం మాల్యాద్రిరెడ్డి,కృష్ణారెడ్డి,చేజర్ల శంకరరెడ్డి, గుండాల సింగారెడ్డి,బల్లికూర వెంకటేశ్వర్లు, దద్యాసి మాలకొండయ్య, శ్రీను, అన్నవరపు వెంకటేశ్వర్లు,తన్నీరు రాంబాబు,విష్ణు,తాటితోటి మాలకొండయ్య,చినమాలకొండయ్య, మంచాల కోటేశ్వరరావు, వింజమూరు ఏడుకొండలు,ఉరందూరిశ్రీహరి,నల్లబోతుతిరుపతి,పొట్లూరి రామారావు,ఆచారపు వెంకటేశ్వర్లు,మెండా ఆదెయ్య, దాసరి తిరుపతి సహా మొత్తం 53 కుటుంబాల వారు పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో అభివృద్ధి అన్నదే చూడలేకపో యామని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక,ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పూర్తిగా అభివృద్ధిపై దృష్టిపెట్టిన విధానం తమకు బాగా నచ్చిందన్నారు.బద్దిపూడితోపాటు చుట్టుపక్కల గ్రామాల్లోనూ ఇంటూరి మార్క్ పాలన స్పష్టంగా కనిపిస్తోందన్నారు.రాబోయే ఎన్నికల్లో మరోసారి నాగేశ్వరరావు గెలుపు కోసం కష్టపడతామని చెప్పారు. ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ పార్టీలకతీతంగా నియోజకవర్గంలో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి కుటుంబానికి మేలు జరిగే విధంగా పనిచేస్తున్నట్లు చెప్పారు.బద్దిపూడి గ్రామస్తులు తనపై చూపిస్తున్న అభిమానాన్ని మరచిపోనని, కొత్తగా పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు, గౌరవం తప్పక ఉంటాయని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బద్దిపూడిలో పసుపు జెండా ఎగరాలని ఎమ్మెల్యే దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు కూనం బ్రహ్మానంద రెడ్డి,ఇతర నాయకులు తెల్లబాటి ఆదినారాయణ,గూడూరు రాజేంద్ర రెడ్డి,బండి తిరుపతిరెడ్డి,దమ్ము రవికుమార్,కూనం తాతిరెడ్డి,చేజర్ల సందీప్‌రెడ్డి,తాటితోటి శ్రీనివాసులు, తన్నీరు అంకమ్మరాజు పాల్గొన్నారు.



# మొగిలిచర్ల అవధూత శ్రీ దత్తాత్రేయ స్వామి భక్తుల అనుభవాలు

### పెద్దిశెట్టి- పాలరాతి విగ్రహం

**కందుకూరు శిఖరజనసాక్షి:** శ్రీధరరావు గారు స్వామివారి సమాధి వద్ద స్వామివారిది పాలరాతి విగ్రహం ప్రతిష్ట చేస్తే ఎలావుంటుందీ మా ఇద్దరికీ ఆలోచన కలిగింది.మిమ్మల్ని సలహా అడిగి ఆపైన నిర్ణయం తీసుకోవాలని అనుకుంటున్నాము అన్నారు శ్రీ చక్కా కేశవులు, శ్రీ మీరాశెట్టి ..నాన్న కొంచెం సేపు ఆలోచించారు.స్వామివారి సమాధి మందిరం చాలా చిన్నది కదా..అందులో విగ్రహం ఎలా పెట్టాలి అన్నారు. పడమర వైపు గోడను కొద్దిగా తొలగించి ఆ ప్రదేశం స్వామివారి విగ్రహాన్ని పెడదాము సమాధి చుట్టూ ప్రదక్షిణ చేయడానికి ఇబ్బంది లేకుండా ఉంటుంది.మంటపంలో ఉన్న భక్తులకు కూడా శ్రీ స్వామివారి విగ్రహం చక్కగా కనబడుతుంది..ఏమంటారు అన్నారు కేశవులు ..ఈ ఆలోచన అందరికీ నచ్చింది..కానీ ఎంత పరిమాణంలో విగ్రహం చేయించాలో ఎవరికీ తోచలేదు..శ్రీ స్వామివారి సమాధి గది చాలా చిన్నది..అందులో ఎటుచూసినా మూడు అడుగుల వెడల్పుతో సమాధి నిర్మాణం జరిగింది.సమాధికి,గది గోడకు మధ్య రెండు అడుగుల ఖాళీ స్థలమే ఉన్నది..మంటపంలో ఉన్న భక్తులకు కూడా స్పష్టంగా కనబడేలా సమాధి వద్ద ప్రదక్షిణాలకు ఇబ్బంది లేకుండా ఉండేలా విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి.ఇది కొంచెం కష్టంతో కూడుకున్న పని..రెండు మూడు రోజుల పాటు ఈ విషయమై ఆలోచన చేశారు.ఆ సమయం లోనే గోనుగుంట పెద్దిశెట్టి తాను శ్రీ స్వామివారి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని.అందుకు అయ్యే మొత్తం ఖర్చు తానే భరిస్తాననీ తెలిపారు.శ్రీ కేశవులు, మీరాశెట్టి ఈ ప్రతిపాదనకు ఒప్పుకున్నారు.శ్రీధరరావుతో చెప్పారు.వారూ సరే నన్నారు.రెండు మూడు రోజుల పాటు తర్జన భర్జన చేసిన తరువాత కూడా విగ్రహం ఎత్తు ఎంతవుండాలో ఒక నిర్ణయానికి



రాలేకపోయారు.మరో రోజు గడిచింది.అందరూ కూడా ఇక స్వామివారే ఈ సమస్యను తీర్చాలి అని ఒక నిశ్చయానికి వచ్చారు.ఎప్పుడైతే వీళ్ళందరూ శ్రీ స్వామివారిని శరణు వేడారో. ఆరోజే పెద్దిశెట్టికి విగ్రహం ఎత్తు ఎంత ఉండాలో మనసులో తట్టింది. తనకు వచ్చిన ఆలోచనను అందరికీ చెప్పారు పెద్దిశెట్టి అదే ఖరారు చేశారు. శ్రీ స్వామివారి విగ్రహాన్ని పాలరాతితో చేయించారు.ముందు అనుకున్న విధంగానే.శ్రీ స్వామివారి సమాధి గదిలో పడమర వైపు ఉన్న గోడలో.విగ్రహం పట్టే విధంగా కొంతమేర తొలగించి.శాస్త్రోక్తంగా విగ్రహాన్ని ప్రతిష్ట చేశారు.ప్రతిష్ట కార్యక్రమం మాత్రం పెద్దిశెట్టి కుమారుడు సుబ్బారావు దంపతుల చేతుల మీదుగా జరిగింది.మళ్లీ కొన్నాళ్ల తరువాత శ్రీ స్వామివారి విగ్రహానికి వెండితో కవచం చేయించాలని ఒక ప్రతిపాదన చేశారు గానీ కార్యరూపం దాల్చలేదు.శ్రీ స్వామివారు దిగంబరి గానే ఉండేవారు కనుకకవచం తో విగ్రహాన్ని కప్పివేయడం సరికాదు అనే భావనతో ఆ ఆలోచనను విరమించుకున్నారు.శ్రీ స్వామి వారి విగ్రహం ప్రతిష్ట జరిగిన సంవత్సరం నుండీ.శ్రీ స్వామివారి ఆరాధన ఉత్సవంలో భాగంగా.శ్రీ స్వామివారి విగ్రహానికి, మరియు శ్రీ స్వామివారి సమాధికి గంధాన్ని అద్ది.తరువాత ఆ గంధాన్ని దత్తదీక్షాపరులకు పంచడం జరుగుతున్నది.ప్రతిరోజూ శ్రీ స్వామివారి సమాధిని దర్శించే భక్తులు.ఈ పాలరాతి విగ్రహానికి మొక్కుకుంటూ వుంటారు.అదొక ఆనవాయితీగా మారిపోయింది.

ఆనాడు శ్రీ పెద్దిశెట్టికి మనసులో తట్టిన ఆలోచన కార్యరూపం దాల్చి.ఈనాడు ఎందరో భక్తుల ఆరాధ్య హేతువుగా మారిపోయింది..నాదేముంది. స్వామివారే తన విగ్రహం ఎంత పరిమాణంలో ఉండాలో నిర్ణయించి.నా ద్వారా పలికించారు..అనేవారు వినయంగా పెద్దిశెట్టి.

సర్వం.. శ్రీ దత్తకృప..

శ్రీ దత్తాత్రేయ స్వామివారి మందిరం వద్ద ఏర్పాట్లు కోసం సంప్రదించవలసిన మొబైల్ నెంబర్: పవని కృష్ణ కిరీటి: 72078 75712

(పవని నాగేంద్ర ప్రసాద్.శ్రీ దత్తాత్రేయ స్వామి మందిరం.మొగిలిచర్ల గ్రామం.లింగసముద్రం మండలం. ప్రకాశం జిల్లా.పిన్: 523 114..సెల్..94402 66380- 99089 73699).

# చెత్తరహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నదే స్వచ్ఛఆంధ్ర-స్వర్ణఆంధ్ర లక్ష్యం -ఎమ్మెల్యే



**కందుకూరు శిఖరజనసాక్షి:** గ్రామాలను చెత్తరహితంగా,పరిశుభ్రంగా తీర్చిదిద్దాలన్నదే స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛంద కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు.మంగళవారం వలేటి వారిపాలెం మండలంలోని శాఖవరం,వలేటివారి పాలెం,పోకూరు పంచాయితీలకు ట్రాక్టర్ ట్రక్కులు,13 పంచాయితీలకు 14ఆటో రిక్షాలను ఎమ్మెల్యే అదజేశారు.అలాగే చెత్తకు బదులుగా చిల్లర సరుకులు అందించే స్వచ్ఛరథాన్ని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ప్రారంభించారు.పారిశుద్ధ్య సిబ్బంది వాహనాలను సక్రమంగా వినియోగిస్తూ ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంచేయాలని ఆదేశించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందుకోసం కూటమి ప్రభుత్వం ఆర్థిక సంఘం నిధులను పంచాయతీలకు సక్రమంగా విడుదల చేస్తుందన్నారు.జగన్ పాలనలో ఏ పనిచేయాలన్నా డబ్బులు ఉండేవి కావన్నారు. ప్రస్తుతం పంచాయితీ ఖాతాల్లో నిధులు దండిగా ఉన్నాయని, రోడ్లు,త్రాగునీరు,స్మశానాల అభివృద్ధి లాంటి మౌలిక వసతులకోసం ఖర్చుచేయాలని ఎమ్మెల్యే సూచించారు.స్థానిక రెవిన్యూ సిబ్బంది నిర్లక్ష్యంపై ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా పని తీరు మార్చుకోవాలని హెచ్చరించారు.సక్రమంగా పని చేస్తేనే ప్రజల్లో గుర్తింపు ఉంటుందన్నారు.రెవిన్యూలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తామని చెప్పారు.అనంతరం ఎమ్మెల్యే నాగేశ్వరరావు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి,వాటిని త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. చివరగా ఎమ్మెల్యే స్వయంగా ట్రాక్టర్ నడిపి పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచారు. ఎంపీడీఓ శంకరరావు,డిప్యూటీ తహసీల్దార్ మధుసూదనరావు,స్పెషల్ ఆఫీసర్ చెన్నకేశవులు,మండల టీడీపీ అధ్యక్షుడు మాదాలలక్ష్మీన రసింహం, సర్పంచ్ సాదు శ్రీలత, గ్రామపార్టీ అధ్యక్షుడు కాకుమాని ఆంజనేయులు,గ్రామ పెద్దలు దివిమోహన్‌దాస్, గుత్తా మహేశ్వరరావు,వలేటినరసింహం, కాకు మానిహర్ష, తిరుపతయ్య,అంజయ్య,ఖాజావలి,నాయబ్ రసూల్, కూనిపాలెం సర్పంచ్ రాజారమేష్, ప్రగడశ్రీను, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, బెంజిమన్,చెరువుపల్లి మాల్యాద్రి,వీరయ్య శిఖామణి పాల్గొన్నారు.



Printed by HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Published by YARAMALA NAGABHUSHANAM, Dr.No.1-9-1,BADEVARIPALEM, VALETIVARI PALEM MANDAL, PRAKASAM, ANDHRAPRADESH - PIN. 523113. RNI : APTEL/26/A1736, E-mail :yaramala786@gmail.com.